సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి.. www.suryaa.com

EVENING EDITION

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

4PM www.suryaa.com
శుక్రవారం
19-09-2025
పేజీలు: 02


# బ్యూటీ మూవీ రివ్యూ



''ఎప్పుడన్నా నేను నిన్ను కోప్పడితే.. నన్ను అలా వదిలిపెట్టి వెళ్లిపోకే.. నిన్ను వదిలేయడమంటే ఊపిరి వదిలేయడమే కన్నా''.. ఈ ఒక్క డైలాగ్ చాలు. ఇది ఖచ్చితంగా నిబ్బా నిబ్బీ స్టోరీనే అని 'బ్యూటీ'కి సర్టిఫికేట్ ఇచ్చేయడానికి. 'మా సినిమా నచ్చితే నచ్చిందని నలుగురికి చెప్పండి.. నచ్చపోతే జీరో రేటింగ్ వేయండి' అని ధైర్యంగా చెప్పి మరీ.. ఒక రోజు ముందుగానే రివ్యూవర్లందరికీ 'బ్యూటీ' సినిమా వేసి చూపించారంటే 'బ్యూటీ' చిత్రంపై మేకర్స్‌కి ఎంత నమ్మకమో కదూ.. ఆ నమ్మకం నిజమైందో లేదో సమీక్షలో చూద్దాం. తండ్రి క్యాబ్ డ్రైవర్ పాపం తన స్తోమతకి మించి కూతుర్ని చదివిస్తుంటాడు. దీనమ్మా జీవితం ఎకరం అమ్మేసినా పర్లేదు కానీ.. కూతురు కళ్లలో ఆనందం చూడాలని తపిస్తుంటాడు. కానీ అమ్మడానికి అతని దగ్గర ఎకరాలు ఉండవు. జీవనాధారమై ఒకే ఒక్క కారు తప్ప. దాన్ని కూడా.. కూతురు తన పుట్టినరోజుకి బైక్ అడిగిందని తాకట్టు పెట్టి మరీ బైక్ కొనాలనుకుంటాడు. అంత పిచ్చి ప్రేమ ఈ తండ్రిది. కూతురు పుట్టినరోజుకి బైక్ కొంటానని హామీ ఇచ్చేస్తాడు కానీ.. కనీసం ఆమెకి బర్త్ డే డ్రెస్ కొనడానికి ఓవర్ డ్యూటీ చేయాల్సిన పరిస్థితి. అయినాసరే.. తల తాకట్టు పెట్టైనా సరే.. కూతురికి బైక్ కొంటాడు. ఆ బైక్ వేసుకుని నేరుగా ప్రియుడు దగ్గరకు పోయి.. 'నీవు నా లైఫ్ లోకి వచ్చినప్పటి నుంచి అన్నీ కొత్తగా జరుగుతున్నాయి చిన్నూ' అని ప్రియుడితో లిప్ లాక్ చేసి వస్తుంది కూతురు. ప్రాణంగా పెంచుకున్న కూతురికి చిన్న కష్టం కూడా కలగనీయడు పిచ్చి తండ్రి. అలాంటి తండ్రి తన కూతుర్ని ఒక లాడ్జిలో ఓ పోకిరి వెధవతో చూడకూడని స్థితితో తన కూతుర్ని చూస్తే ఆ కన్నతండ్రి గుండె తట్టుకోగలదా? ఓ కుర్రాడితో బురఖా వేసుకుని వచ్చిన అమ్మాయి.. ఒక క్యాబ్ ఎక్కి.. సిటీకి లేచిపోతుంది. ఆ అమ్మాయి తన కూతురే అని.. ఆ క్యాబ్ డ్రైవర్ తానే అని తెలిస్తే.. ఆ కన్నతండ్రి గుండెకోత వర్ణించగలమా? ఎదుగుతున్న కూతురు ఎవడి కంటా పడకూడదని.. అనుక్షణంతపిస్తుంటుంది పిచ్చి తల్లి. బయటకు వెళ్తున్నా.. తలుపేసుకోమ్మా అని జాగ్రత్తలు చెప్పి వెళ్లిన తల్లి తిరిగి వచ్చేసరికి.. ఆ కూతురు ఆడెవడితోనూ నగ్నంగా వీడియో కాల్ మాట్లాడుతుంటే.. ఆ కన్నతల్లి చూసి తట్టుకోగలదా? తన చేతులతో బట్టలేసిన కూతురు.. ఎవడికో చూపించడానికి ఒక్కో బట్టా విప్పుతుంటే ఊపిరి ఆడుతుందా ఆ తల్లికి? నిండా 18 ఏళ్లు కూడా లేని కూతురు.. ప్రేమ మైకంలో నిండా మునిగిపోయిందని తెలిసిన ఆ కన్నపేగు విలవిల్లాడే తీరు చూస్తే కళ్లు చెమర్చకుండా ఉంటాయా? కనిపెంచిన కన్న వాళ్ల గుండెల్ని బరువెక్కించే కన్నా, చిన్నూల విరహ ప్రేమకథే 'బ్యూటీ' సినిమా. తెలిసీ తెలియని వయసులో మలినం అయిపోయిన కూతురు కోసం ఓ తండ్రి పడే తపన ఈ 'బ్యూటీ'. ప్యూర్ నిబ్బా నిబ్బీ స్టోరీతో తండ్రిని గొప్ప యోధుడిగా చూపించిన బోల్డ్ అంటెప్ట్ 'బ్యూటీ'. వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కించిన సందేశాత్మక చిత్రంగానూ బ్యూటీని లెక్కకట్టొచ్చు. ప్రపంచం మొత్తం నీ మీద పగపట్టినా.. నీకోసం ప్రాణం పెట్టి పోరాడే వాడు ఒకడుంటాడు. తను ఖచ్చితంగా నాన్నే అయ్యి ఉంటాడు. నాన్నను మించిన యోధుడు లేడు. నాన్నను మించిన దేవుడు లేడు అనే మెసేజ్ కూడా ఇచ్చేశారు. సినిమా అంటే అద్భుతాలు ఆవిష్కృతం కానక్కర్లేదు. చిన్న సినిమాలైతే ఓ మోస్తరుగా మెప్పించినా కూడా మంచి మార్కులే పడతాయి. 'బ్యూటీ' కూడా అలాంటిదే కథే. రోజు చూసే కథ.. చాలామంది జీవితాల్లో జరిగే కథ. పక్క వీధిలోనూ.. ఎదురింట్లోనూ.. తెలిసిన బంధువుల ఇళ్లలోనూ జరిగిన కథే. ఒక్క ముక్కలో చెప్పాలంటే.. కాలేజ్‌కి పంపిన 18 ఏళ్లు కూడా నిండని నిబ్బా కూతురు.. ప్రేమలో పడుతుంది. దాని వల్ల కన్న తల్లితండ్రులు ఎంత బాధపడ్డారు? లేచిపోయిన కూతురు ఎలాంటి ఇబ్బందుల్లో పడిందీ అని కళ్లకి కట్టే కథ ఇది. తెలియని కథ కంటే.. తెలిసిన కథని కొత్తగా చెప్పడమే పెద్ద టాస్క్. పైగా లవ్ స్టోరీ అంటే ఇంకా టఫ్. తిప్పి తిప్పి ఒకటే కథ. ఇద్దరూ ప్రేమించుకుంటారు.. అయితే పెళ్లి చేసుకోవడానికి తిప్పలు.. లేదంటే పెళ్లయ్యాక తిప్పలు. వేల కథల్లో ఇదే రొటీన్ పాయింట్. బట్.. ప్రేమకథల్లో ఉన్న మ్యాజిక్ ఏంటంటే.. ఆ ప్రేమను ఆశ్వాదిస్తూ.. కథలో తమని తాము చూసుకుంటారు కాబట్టి.. ఎన్నిసార్లు చూసినా కూడా కొత్తగానే కనిపిస్తాయి. ఈ బ్యూటీ కథలో అలాంటి కొత్త పాయింట్లు ఏమీ లేకపోయినా కూడా.. కథని చెప్పిన విధానం, పాత్రల తీరుతెన్నులతో కట్టిపడేశారు. ఈ నిబ్బా నిబ్బీ కథకి ప్రాణం అంటే.. ఇందులోని పాత్రలే. సాధారణంగా సినిమా కథ అంటే.. హీరో, హీరోయిన్‌లతో మొదలుపెడుతుంటారు. కానీ ఈ కథని హీరోయిన్ తండ్రితో మొదలుపెట్టడమే భావ్యం. ఎందుకంటే ఈ కథకి హీరో.. హీరోయిన్ తండ్రి నారాయణే. ఈ పాత్రలో సీనియర్ నటుడు నరేష్.. యోధుడిలా పెద్ద పోరాటమే చేశాడు. కూతురు కళ్లల్లో ఆనందం కోసం ఏం చేయడానికైనా సిద్దపడే పాత్రలో ప్రతి తండ్రి ఏడిపించాడు. ప్రతి కూతుర్నీ హెచ్చరించాడు. ప్రేమ పేరుతో మోసం చేసే ప్రతి ప్రేమికుడ్నీ ఆలోచనలో పడేశాడు. ముఖ్యంగా ఇంటర్ చదివే కూతుళ్లు ఉన్న ప్రతి పేరెంట్స్‌ని.. మీ పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి.. లేదంటే నాకు పట్టిన గతే మీకూ పట్టొచ్చు అనేంతగా హెచ్చరించాడు.

## అందాలు చూపిస్తూ..




తెలుగులో తక్కువ సమయంలోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ సక్సెస్ మాత్రం కాలేదు. తెలుగులో దాదాపు 8 సినిమాల్లో నటించింది. కానీ అందులో కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. ప్రస్తుతం ఇండస్ట్రీలో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. అంతేకాదండి.. ఈ ముద్దుగుమ్మ స్టార్ హీరోయిన్ అనుష్క శర్మకు చెల్లెలు అవుతుంది. అలాగే టీమిండియా క్రికెటర్ మరదలు సైతం. ఇంతకీ ఈ అమ్మడు ఎవరో గుర్తుపట్టారా.. ? కెరీర్ మొదట్లో పద్దతిగా ఢీగ్లామర్ పాత్రలలో కనిపించింది. కానీ నటిగా మంచి ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం నెట్టింట గ్లామర్ లుక్ లో హాట్ హాట్ ఫోజులతో కవ్విస్తుంది. ఆమె నటించిన ఫస్ట్ మూవీ సూపర్ హిట్టయ్యింది. ఆ తర్వాత తెలుగులో విభిన్న కథలను ఎంచుకుంటూ నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. పైన ఫోటోలో కనిపిస్తున్న అమ్మడు పేరు రుహానీ శర్మ. తెలుగులో చిలసౌ సినిమాతో తెరంగేట్రం చేసింది. ఈ మూవీతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఫస్ట్ మూవీతోనే యూత్ లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ కథానాయికగా సరైన హిట్టు మాత్రం అందుకోలేకపోయింది.

## త్వరలో ప్రధాని మోదీ, డోనాల్డ్ ట్రంప్ భేటీ



సుంకాల యుద్ధం మధ్య, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా? ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం-అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా? అనేక ప్రశ్నలు ఉన్నాయి. వాటికి సమాధానాలు భారతీయులకే కాకుండా మొత్తం ప్రపంచం కూడా ఎదురుచూస్తోంది. ప్రధాని మోదీ-ట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం. మలేసియా వేదికగా మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇరుదేశాధినేతలు మొదటిసారి భేటీ కాన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు, భారత్‌పై భారీగా సుంకాల విధింపు వేళ ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే నెల అక్టోబర్‌లో మలేషియాలో జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంపై అందరి దృష్టి నెలకొంది. ఈ సందర్భంగా ఇద్దరు నేతల మధ్య ముఖాముఖి సమావేశం జరిగే అవకాశం ఉంది. అయితే ఈ నెల చివర్లో న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సమావేశానికి ప్రధాని మోదీ హాజరు కావడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే, మలేషియాలో ట్రంప్-మోదీ సమావేశం గురించి ఇప్పటివరకు అధికారిక చర్చలు జరగలేదు. అంతేకాకుండా, ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ఇద్దరు నాయకుల హాజరును ఇటు భారత్ అటు అమెరికా అధికారికంగా ప్రకటించలేదు. అయినప్పటికీ, ప్రధానమంత్రి మోదీ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాలకు హాజరవుతున్నట్లు సమాచారం.




## తెలంగాణ సచివాలయం ఉద్యోగులకు తాగునీటి కష్టాలు

తెలంగాణ సచివాలయం ఉద్యోగులను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. గుక్కెడు నీళ్ల కోసం ఉద్యోగులు పడరాని పాట్లు పడుతున్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం రక్షిత మంచినీటిని సరఫరా చేయాల్సింది పోయి.. నీటిని సరఫరా చేయలేక చేతులెత్తేసింది. చివరకు ఉద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసి వాటర్ క్యాన్స్‌ను కొనుగోలు చేస్తున్నారు ఉన్నతాధికారులు. తెలంగాణ సచివాలయంలో ఏడాది క్రితం వాటర్ ప్యూరిఫైయర్లు పాడైపోయాయి. ప్రైవేటు వ్యక్తుల నుండి వాటర్ క్యాన్స్‌ను అధికారులు కొనుగోలు చేస్తున్నారు. సచివాలయంలో వాటర్ క్యాన్స్ డబ్బుల కోసం ఉద్యోగుల నుండి నెలకు రూ. 300 నుండి రూ. 400 వరకు సెక్షన్ ఆఫీసర్లు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నుండి వస్తున్న మెయింటైనెన్స్ డబ్బులు ఏం చేస్తున్నారని ఉద్యోగులు సెక్షన్ ఆఫీసర్లను నిలదీస్తున్నారు.



## టీవీకే విజయ్ ఇంట్లో భద్రతా వైఫల్యం

తమిళనాడుకు చెందిన ప్రముఖ నటుడు, తమిళ వెట్రి కజగం చీఫ్ విజయ్ ఇంట్లో భారీ భద్రతా వైఫల్యం బయటపడింది. ఒక అగంతకుడు నీలంకర్రైలోని విజయ్ ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంటి టెర్రస్‌పై తిరుగుతూ కనిపించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడు అరుణ్ (24)గా గుర్తించారు. గత నాలుగేళ్లుగా అతడి మానసిక స్థితి సరిగ్గా లేదని ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న విజయ్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విజయ్‌కి భద్రతను పెంచాలని కోరుతున్నారు.




## రష్యా, ఇండోనేషియాలో భారీ భూకంపం

రష్యా, ఇండోనేషియా దేశాలను భారీ భూకంపం వణికించిన .. రష్యాలో భూకంప రిక్టర్ స్కేటుపై 7.8 తీవ్రత ఉండగా ఇండోనేషియాలో 6.1 తీవ్రత ఉందని యుఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించారు. రష్యాలో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. రష్యాలోని పెట్రోపావ్లోవ్స్-కామ్చట్ స్కీ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉందని, పది కిలో మీటర్ల లోతులో భూకంప నాభి ఉందని భూపరిశోధన అధికారులు పేర్కొన్నారు. భూకంపంగా రాగానే ప్రజల ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇండోనేషియాలోని సెంట్రల్ పపువా ప్రావిన్స్ ప్రాంతానికి 28 కిలో మీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్టు అధికారుల పేర్కొన్నారు.




## ఓటిటిలో వచ్చేసిన మహావతార్ నరసింహ

ఇండియన్ సినిమా ఈ ఏడాదిలో డెలివర్ చేసిన పలు హిస్టారికల్ సెన్సేషనల్ హిట్ చిత్రాల్లో ''మహావతార్ నరసింహ'' కూడా ఒకటి. దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించిన ఈ యానిమేషన్ చిత్రాలు ఎలాంటి పాన్ ఇండియా స్టార్స్ ప్రెజెన్స్ లేకపోయినప్పటికీ సాలిడ్ ఎమోషన్స్ సహా గ్రాండ్ విజువల్స్ తో వచ్చి ఫ్యామిలీ ఆడియెన్స్ ని థియేటర్స్ కి రప్పించింది. ఇలా భారీ మొత్తం 300 కోట్లకి పైగా వసూళ్లు సొంతం చేసుకున్న ఈ సినిమా ఎట్టకేలకి ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసింది. మరి ఈ సినిమాని దిగ్గజ స్ట్రీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్టుగా నిన్ననే ఒక సర్ప్రైజ్ అనౌన్సమెంట్ చేయగా నేటి నుంచి ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో తెలుగు సహా ఇతర పాన్ ఇండియా భాషల్లో అందుబాటులోకి వచ్చేసింది. మరి ఓటిటిలో ఈ చిత్రం ఎలాంటి సంచలనం సెట్ చేస్తుందో చూడాల్సిందే. ఇక ఈ చిత్రానికి సామ్ సి ఎస్ ఒక అద్భుతమైన మ్యూజిక్ ఆల్బమ్ ని అందించగా క్లీం ప్రొడక్షన్స్ వారు నిర్మాణం వహించారు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

## ఓట్ల తొలగింపుపై రాహుల్ ఆరోపణలు




రాహుల్‌గాంధీ ఓట్ల దొంగతనం ఆరోపణలపై వివాదం మళ్లీ రాజుకుంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ మద్దతుదారుల ఓట్లను తొలగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందని రాహుల్ సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీ ఆరోపణలకు ఆధారాలు లేవని , అర్ధరహితమని ఈసీ కొట్టిపారేసింది. రాహుల్‌గాంధీ ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించింది. రాహుల్ ఆరోపణలు అవాస్తవమని, అర్ధరహితమంటూ ఈసీ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేసింది. ఆన్‌లైన్‌లో ఓట్ల తొలగింపు అసాధ్యమని తేల్చి చెప్పింది ఈసీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటకలోని అలంద్‌లో ఆన్‌లైన్‌లో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరిగాయని, దీనిపై ఈసీ అధికారులే పోలీసులకు ఫిర్యాదు చేశారని వెల్లడించింది. అలంద్ సీటులో 2018లో బీజేపీ, 2023లో కాంగ్రెస్ పార్టీలు గెలిచాయని ఈసీ వెల్లడించింది. ఇదిలావుంటే, కేంద్ర ఎన్నికల సంఘంపై విపక్ష నేత మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ మద్దతుదారుల ఓట్లను తొలగించేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తయారు చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు.

## అమెరికాలో పోలీసుల ఘాతుకం.. కాల్పుల్లో తెలంగాణ యువకుడు మృతి



అమెరికాలో తెలంగాణకు చెందిన 29 ఏళ్ల వ్యక్తి పోలీసులు కాల్పుల్లో మృతి చెందాడు. కాలిఫోర్నియాలో ఈ ఘటన జరిగింది. సెప్టెంబర్ 3వ తేదీన తన రూమ్‌మేట్‌తో జరిగిన గొడవ తర్వాత పోలీసులు అతడిని కాల్చి చంపారని సమాచారం. మృతుడిని తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మహ్మద్ నిజాముద్దీన్ గా గుర్తించారు. ఈ ఘటనపై శాంతాక్లారా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిజాముద్దీన్ ఉన్నత విద్య కోసం 2016లో అమెరికా వెళ్లారని అతని కుటుంబం తెలిపింది. ఫ్లోరిడా కళాశాల నుండి మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత, అతను ఒక కంపెనీలో సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌గా పనిచేస్తున్నాడు. ఆ తరువాత, పదోన్నతి పొందిన అతను కాలిఫోర్నియాకు వెళ్లాడు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం శాంతాక్లారా పోలీసులకు ఇరుగుపొరుగు వారి నుంచి డిస్టర్బెన్స్ కాల్ వచ్చింది. దీంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులకు ఓ ఇంట్లో గొడవ జరుగుతున్న శబ్దాలు వినిపించాయి. పోలీసులు తలుపులు బద్దలు కొట్టుకొని లోపలికి వెళ్ళి చూడగా నిజాముద్దీన్, మరో రూమ్ మెట్ తో గొడవ పడుతున్నాడు. రూమ్ మెట్ పై నిజాముద్దీన్ కత్తితో దాడి చేస్తున్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. పోలీసులు వద్దని వారించిన వినకపోవడంతో నిజాముద్దీన్ పై కాల్పులు జరపాల్సి వచ్చిందని పోలీసులు తెలిపారు. కత్తిపోట్లకు గురైన వ్యక్తిని ఆస్పత్రికి తరలించిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు.


## కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం



దసరాకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50 శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేస్తామని టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండటం సిగ్గుచేటు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని నిప్పులు చెరిగారు. అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల దోపిడీ.. ప్రయాణికులకు పెను భారంగా మారుతున్నది. పండుగ సంబురం లేకుండా చేస్తున్నది అని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్‌గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ? అని హరీశ్‌రావు నిలదీశారు.

## రాశీ ఖన్నా హాట్ లుక్స్

ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్నరాశీ ఖన్నాకి సంబంధించిన ఆసక్తికర విషయం నెట్టింట వైరల్ అవుతుంది. నటన అనేది తన గోల్ కాదని, ఐఏఎస్ ఆఫీసర్ కావాలని ఎన్నో కలలు కన్నానని చెప్పుకొచ్చింది. చదువులో ఎప్పుడూ ముందు వరుసలో నిలిచిన ఈ ఢిల్లీ అమ్మాయి, జీవితంలో టర్నింగ్ పాయింట్స్ గురించి ఊహించలేదు. 1990 నవంబర్ 30న ఢిల్లీలో జన్మించిన రాశి ఖన్నా, చిన్నప్పటి నుంచే పాఠశాలలో టాపర్‌గా నిలిచేది. ఢిల్లీ యూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటరేచర్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసింది. ఐఏఎస్ ఆఫీసర్ అవ్వాలన్న కలను పక్కన పెట్టి, ఇప్పుడు ఒక్కో చిత్రానికి కోటికి పైగా పారితోషికం తీసుకుంటున్న రాశి ఖన్నా, తమిళ్, హిందీ ఇండస్ట్రీలలో కూడా తన స్థానాన్ని కల్పించుకుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో నటిస్తోంది. ఇటీవల పవన్ బర్త్‌డే సందర్భంగా షూటింగ్ సెట్స్‌లో నుంచి ఒక ఫోటో లీక్ చేసి ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇచ్చింది. మొత్తానికి రాశీ ఖన్నా డ్రీమ్ గోల్ చాలా పెద్దదే అని తెలుసుకొని ఫ్యాన్స్ అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.





## 'కిష్కింధపురి-2' తప్పకుండా వస్తుంది

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లేటెస్ట్ థ్రిల్లింగ్ బ్లాక్‌బస్టర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా విడుదలై ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకొని హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. హీరో సాయి దుర్గతేజ్, డైరెక్టర్ అనిల్ రావిపూడి, బాబీ, వశిష్ట, అనుదీప్ అతిథులుగా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. సక్సెస్ మీట్‌లో హీరో సాయి దుర్గతేజ్ మాట్లాడుతూ ''కిష్కింధపురి సినిమా అద్భుతంగా ఆడుతోంది. మంచి కంటెంట్‌ని ఆడియన్స్ సపోర్ట్ చేస్తున్నారు. ఇంత మంచి హిట్ అందుకున్న కిష్కింధపురి టీమ్ అందరికీ శుభాకాంక్షలు''అని తెలిపారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ ''కౌశిక్ అద్భుతంగా ఈ సినిమాను తీశాడు. ఇక్కడ నుంచి తను సక్సెస్ ని కొనసాగిస్తాడని కోరుకుంటున్నాను''అని పేర్కొన్నారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ''కిష్కింధపురి థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా. అందరూ థియేటర్స్‌కి వచ్చి సినిమాను చూసి సపోర్ట్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఇది అందరిని అలరించే సినిమా''అని అన్నారు. నిర్మాత సాహూ గారపాటి మాట్లాడుతూ ''కౌశిక్ అనుకున్న కథ స్క్రీన్ మీదకి ఒక హాలీవుడ్ సినిమా స్థాయిలో వచ్చింది.

## ఓబుళాపురం మైనింగ్‌పై సుప్రీం కీలక ఆదేశాలు



ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.




## 100 కోట్ల క్లబ్ లో జాయిన్ అయ్యిన 'మాధారసి'

ప్రముఖ కోలీవుడ్ నటుడు శివకార్తికేయన్ నటించిన 'మాధారాసి' సెప్టెంబర్ 5న గ్రాండ్ గా విడుదల అయ్యింది. AR మురుగాడాస్ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్టైనర్ విమర్శకుల నుండి మిశ్రమ సమీక్షలను అందుకుంది. శాండల్వుడ్ బ్యూటీ రుక్మిని వాసంత్ మహిళా ప్రధాన పాత్ర పోషించారు. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు విడియట్ జమ్మ్వాల్ విరోధిగా నటించారు. తాజాగా ఇప్పడు మూవీ మేకర్స్ ఈ సినిమా వరల్డ్ వైడ్ బాక్స్ఆఫీస్ వద్ద 100 కోట్ల గ్రాస్ ని వాసులు చేసినట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టర్ ని విడుదల చేసింది. ఈ యాక్షన్ ఎంటర్టైనర్లో బిజు మీనన్, విక్రంత్, షబీర్ కల్లారక్కల్ మరియు ఇతరులు సహాయక పాత్రలలో ఉన్నారు. ఈ సినిమాకి అనిరుద్ రవిచందర్ సంగీతాన్ని స్వరపరిచాడు. శ్రీ లక్ష్మి సినిమాలకు చెందిన ఎన్.వి. ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

### జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ఫిక్స్..

## మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సమయం ఆసన్నమవుతుండటంతో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక విషయంలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. తాజాగా బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ నుంచి మాగంటి సునీత పోటీ చేయనున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను గెలిపించుకునే బాధ్యతను ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త తీసుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు దివంగత మాగంటి గోపీనాథ్ సేవల్ని కొనసాగించడానికి సునీత ముందుకొచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఓటర్లు కూడా సునీతను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.శుక్రవారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ క్యాడర్‌తో కేటీఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన కేటీఆర్.. కాంగ్రెస్, బీజేపీల జాయింట్ వెంచర్ రేవంత్ రెడ్డి సర్కార్ అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ సవరణలను దేశంలోనే తొలిసారిగా రేవంత్ ప్రభుత్వం అమలుచేసిందన్నారు. చరిత్రలో తొలిసారి ముస్లిం మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లేకుండానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రమంతా ఒక తీరుగా ప్రజలు తీర్పునిస్తే హైదరాబాద్‌లో మాత్రం బీఆర్ఎస్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని చెప్పారు. ప్రత్యర్థులు ఎంత దుష్ప్రచారం చేసినా జూబ్లీహిల్స్‌లో మూడోసారి మాగంటి గోపీనాథ్‌ను గెలిపించారన్నారు. మాగంటి గోపీనాథ్ సేవల్ని కొనసాగిస్తామని ఆయన సతీమణి సునీత మీ ముందుకు వచ్చిందని.. అందరూ ఆమెను ఆశీర్వదించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## ఫైనల్ షెడ్యూల్ ని ప్రారంభించిన 'స్వయంభూ'



భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ తన తదుపరి చిత్రాన్ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ పాన్ ఇండియా చిత్రానికి మూవీ మేకర్స్ 'స్వయంభూ' అనే టైటిల్ ని లాక్ చేసారు. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త, నభా నటేష్ జోడిగా నటిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం, మేకర్స్ ఈ సినిమా యొక్క ఫైనల్ షెడ్యూల్ ని చీరాలలో ప్రారంభించినట్లు సమాచారం. ఈ చిత్రంలో సంగీత స్వరకర్త రవి బస్రూర్, సినిమాటోగ్రాఫర్ కెకె సెంథిల్ కుమార్ మరియు ప్రొడక్షన్ డిజైనర్ ఎం ప్రభాహరన్‌తో సహా ఆకట్టుకునే సాంకేతిక సిబ్బంది ఉన్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్‌లు ఈ చిత్రాన్ని నిర్మించారు.

## ఆరోగ్యశ్రీ ఎన్టిఆర్ వైద్యసేవగా మారింది: సత్యకుమార్



టిడిపి ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ గత వైసిపి ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజాధనం ధారాదత్తం చేసిందని ఎపి మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆరోగ్యశ్రీని దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వైద్యసేవగా మారిందని సభకు మంత్రి సత్యకుమార్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఎపి శాసన సభలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 457 కోట్లు చెల్లింపులు చేసిందని, ఆరోగ్యశ్రీని నిలిచిపోయిందనడంలో వాస్తవం లేదని, పేరు మాత్రమే మారిందని సత్యకుమార్ తెలియజేశారు. ఎన్టిఆర్ వైద్యసేవ ద్వారా 13 లక్షల 42 వేల మంది లబ్ధి పొందారని, ఎన్టిఆర్ వైద్య సేవ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులకు బాకాయిలు చెల్లించాలని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.